నేడు విద్యుత్‌ ఉండని ప్రాంతాలు

మల్లాపూర్‌: 33/11 కేవీ మల్లాపూర్‌ సబ్‌స్టేషన్‌ పరిధిలోని 11 కేవీ స్టాండర్‌ టైల్స్‌ ఫీడర్‌, 11 కేవీ జోప్లో ఫీడర్‌ పరిధిలో ఆదివారం విద్యుత్‌ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ నాగరాజు శనివారం తెలిపారు. విద్యుత్‌ ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా మల్లాపూర్‌ ఇండ్రస్టీయల్‌ ఏరియాలో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్‌ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షణీయం

కుషాయిగూడ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని చర్లపల్లి కార్పొరేటర్‌ బొంతు శ్రీదేవి అన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయాన్ని హర్షిస్తు శనివారం ఈసీఐఎల్‌ చౌరస్తాలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నిర్ణయంతో బీసీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రభుగౌడ్‌, గోపాల్‌ యాదవ్‌, శ్రీకాంత్‌ యాదవ్‌ పాల్గొన్నారు.

జీఎస్టీ సవరణతో పేదలకు మేలు

మల్లాపూర్‌: జీఎస్టీ సవరణలతో పేద ప్రజలకు ఉపశమనం లభించిందని, పేద ప్రజల గుండెల్లో ప్రధానమంత్రి మోదీ శాశ్వతంగా నిలిచాపోతారని మేడ్చల్‌ జిల్లా బీజేపీ కిసాన్‌ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగిరి మోహన్‌ రెడ్డి అన్నారు. నాచారంలో శనివారం జీఎస్టీ అభియాన్‌ జిల్లా సభ్యులు ప్రకాష్‌ ఆధ్వర్యంలో ప్రధాన్ని చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

మేడిపల్లి: వినాయక నిమజ్జనం రోజు ఓ వ్యక్తిపై దాడి చేసిన ఏడుగురు వ్యక్తులపై మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. బోడుప్పల్‌ ఆర్‌ఎన్‌ఎస్‌ కాలనీ ఫేజ్‌ 3లో సత్యనారాయణ నివాసం ఉంటున్నాడు. ఈనెల 6న వినాయక నిమజ్జనం నాడు అదే కాలనీలో నివాసం ఉండే నర్సింగ్‌ సేన్‌, మనోజ్‌కుమార్‌, రాంబాబు, రాజు, శ్రీనివాస్‌, మునిజ, కందుల నాగరాజు దాడి చేశారు. సత్యనారాయణ ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

గౌతంనగర్‌: డివిజన్‌ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్‌ మేకల సునీతా రాముయాదవ్‌ శనివారం జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ ఆర్‌వీ.కర్ణన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గౌతంనగర్‌ డివిజన్‌ పరిధిలోని పలు కాలనీల్లో మౌలిక వసతులు పెండింగ్‌లో ఉన్నాయని, ఆ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

విద్యుత్‌ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు

మల్కాజిగిరి: వర్షాకాలంలో విద్యుత్‌ సరఫరాకు అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఈస్ట్‌ ఆనంద్‌బాగ్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ ప్రేమ్‌కుమార్‌ అన్నారు. శనివారం డివిజన్‌ పరిధిలోని కస్తూర్బానగర్‌ కాలనీలో చెట్లకొమ్మల తొలగింపు పనులను ఆయన పరిశీలించారు. కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. చెట్ల కొమ్మలు పెరగడం వలన వర్షాకాలంలో చిన్నపాటి గాలివానకు విద్యుత్‌ అంతరాయం కలుగుతున్నదని ప్రజలు ఫిర్యాదు చేశారన్నారు. అన్ని కాలనీల్లో విద్యుత్‌ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని సూచించామన్నారు.

ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి

బోడుప్పల్‌: ముదిరాజ్‌ల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తానని బోడుప్పల్‌ ముదిరాజ్‌ సంఘం అధ్యక్షులు దొంతి నవీన్‌ ముదిరాజ్‌ అన్నారు. బోడుప్పల్‌ ప్రభుత్వ పాఠశాలలో శనివారం ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద నేషనల్‌ ఫిషర్స్‌ డిజిటల్‌ ప్లాట్‌ఫాం ద్వార నిర్వహించిన మత్స్య రంగం యొక్క సమర్థవంతమైన నిర్వహణ, డేటా ఆధారిత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముదిరాజ్‌ మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బోడుప్పల్‌ ముదిరాజ్‌ సంఘం ప్రధాన కార్యదర్శి ఈగ నిఖిల్‌ ముదిరాజ్‌ తదితరులు పాల్గొన్నారు.

నాడు జీఎస్టీ ఆఫీసర్‌.. నేడు ఆర్టీఓ


చీటి సాయిచరణ్‌

అల్వాల్‌: జీఎస్టీ సెంట్రల్‌ ఎక్సైజ్‌ శాఖలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఓల్డ్‌ అల్వాల్‌కు చెందిన చీటి సాయిచరణ్‌ గ్రూప్‌–1 ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 199 ర్యాంకు సాధించి ఆర్టీఓ ఆఫీసర్‌గా ఎంపికయ్యాడు. టీజీపీఎస్సీ నిర్వహించిన డీఏఓ పరీక్షలో రాష్ట్రంలో 15వ ర్యాంకు, గ్రూప్‌–2లో 23వ ర్యాంకు సాధించాడు.

లలితాదేవీ నమోస్తుతే !


బోడుప్పల్‌ ద్వారకనగర్‌ కొమురమ్మ ఆలయంలో..

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు అమ్మవారు లలితా త్రిపుర సుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం ఉదయం నుంచి అమ్మవారికి పంచామృతాభిషేకం, దుర్గాసూక్తం, శ్రీ సూక్తంతో మహాభిషేకం, ప్రత్యేక అలంకారం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. మహా మంగళహారతి మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదవితరణ అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.

– ఉప్పల్‌, మల్కాజిగిరి జోన్ల బృందం


లలితాత్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు


లలితా పరమేశ్వరిగా..


వాణీ నగర్‌లో మహా గౌరీ దేవిగా..


గౌతంనగర్‌ దుర్గా భవానీ ఆలయంలో


కాప్రాలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు


కుషాయిగూడ వేంకటేశ్వరాలయంలో కార్పొరేటర్‌ బొంతు శ్రీదేవి


ఉప్పల్‌ వాసవి ఆలయంలో రాజ రాజేశ్వరీ దేవిగా..


ప్రత్యేక పూజలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌


వెలుగుగుట్ట ఆలయం వద్ద భక్తుల తాకిడి


అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్‌ నేత వెంకటేష్‌యాదవ్‌

శిక్షణా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

అడిషనల్‌ కలెక్టర్‌ విజయేందర్‌రెడ్డి

అల్వాల్‌: రూ.45 కోట్లతో నిర్మించిన అధునాతన సాంకేతిక శిక్షణాకేంద్రాన్ని మేడ్చల్‌–మల్కాజిగిరి జిల్లా అడిషనల్‌ కలెక్టర్‌ విజయేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.. ఉపాధి శిక్షణ రంగంలో అధునాతన సాంకేతికతతో కూడిన మార్పులు చోటుచేసుకుంటున్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ పొందిన అనంతరం వారికి ఉపాధి లభించేలా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 ఐటీఐ కళాశాలలో నూతనంగా 6 అధునాతన కోర్సులను ప్రవేశపెట్టిందన్నారు. రెండోవిడత మరో 40 ఐటీఐ కళాశాలలో ఆధునిక శిక్షణాకేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను పొందాలన్నారు. అల్వాల్‌ తహసీల్దార్‌ రాములు, కార్పొరేటర్‌ చింతల శాంతిశ్రీనివాస్‌ రెడ్డి, ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్‌ శంకరయ్య ఉన్నారు.


ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న అడిషనల్‌ కలెక్టర్‌

ట్రా‘ఫికర్‌’ !

ఉప్పల్‌: ఉప్పల్‌లో ట్రాఫిక్‌ అస్తవ్యస్తంగా మారింది. అసలే శనివారం ఆపై పండుగకు ఊళ్లకు వెళ్లే వారు దీనికితోడు నగరంలో మూసీ ఉధృతంగా ప్రవహించడంతో అనేక రహదారులు మూసుకుపోవడంతో ఆ భారం ఉప్పల్‌పై పడింది. సొంతూళ్లకు వెళ్లాలంటే మూసీ దాటాల్సిందే. దీంతో ఇమ్లీబన్‌ బస్‌స్టేషన్‌ మొదలుకుని అన్ని వంతెనల మీద నుంచి మూసీ ఉగ్రరూపంగా దాల్చింది. కేవలం నాగోల్‌ బ్రిడ్జి వద్ద మాత్రమే రాకపోకలు కొనసాగాయి. దీంతో సిటీ ట్రాఫిక్‌ భారం ఉప్పల్‌పై పడింది. ఏకంగా ఉప్పల్‌ బోడుప్పల్‌, హబ్సిగూడ, రామంతాపూర్‌, నాచారం తదితర ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్‌ స్తంభించి పోయింది.


ఉప్పల్‌ బస్‌డిపో వద్ద నిలిచిపోయిన వాహనాలు

భగత్‌సింగ్‌ జీవితం స్ఫూర్తిదాయకం


భగత్‌సింగ్‌ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మల్లాపూర్‌ యువదళ్‌ సభ్యులు

మల్లాపూర్‌: భగత్‌సింగ్‌ జీవితం దేశ యువతకు స్ఫూర్తి దాయకమని మల్లాపూర్‌ యువదళ్‌ అధ్యక్షులు ఎండీ ఉస్మాన్‌ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆంగ్లేయుల నుంచి భారతదేశాన్ని విముక్తం చేయడానికి 23 ఏళ్ల చిరుప్రాయంలోనే ప్రాణాలు అర్పించిన విప్లవయోధుడు భగత్‌సింగ్‌ అని కొనియాడారు. కార్యక్రమంలో మల్లాపూర్‌ యువదళ్‌ సభ్యులు సత్య, ప్రణయ్‌, సుధాకర్‌, కార్తీక్‌, తదితరులున్నారు.

కూలిన భారీ వృక్షం

కుషాయిగూడ: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఓ భారీ వృక్షం కూలి విద్యుత్‌ తీగలపై పడింది. దీంతో అవి తెగి స్తంభం కూలింది. ఈ ఘటన చర్లపల్లి డివిజన్‌ వాసవి శివనగర్‌ కాలనీలో శనివారం చోటు చేసుకుంది. శనివారం తెల్లవారుజామున వర్షాలకు తడిసిన ఓ భారీ వృక్షం ఒక్కసారిగా కూలింది. అది విద్యుత్‌ తీగలపై పడటంతో తీగలు తెగి స్తంభం కూడా కూలి కారుపై పడటంతో ధ్వంసమైంది. ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. విద్యుత్‌ సరఫరా నిలిచిపోవడంతో విద్యుత్‌ సిబ్బందికి సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకుని తాత్కాలిక మరమ్మతులు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు.



మూసీ పరీవాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మేడిపల్లి: మూసీనది ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్‌ కమిషనర్‌ త్రిలేశ్వర్‌ రావు అన్నారు. శనివారం ఫీర్జాదిగూడ మున్సిపల్‌ కార్పొరేషన్‌ పరిధిలోని 7వ, వార్డులోని బాలాజీ టూన్‌షిప్‌లో మూసీ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అత్యవసర సేవల కోసం మున్సిపల్‌ కార్యాలయాన్ని సంప్రదించాలని, మూసీ వరదకు ప్రభావితం అయ్యే గృహాల ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు.


మూసీ పరివాహక ప్రాంతాలను పరిశీలిస్తున్న కమిషనర్‌ త్రిలేశ్వర్‌ రావు

స్వచ్ఛతా హీ సేవలో భాగస్వాములవ్వాలి

మేడిపల్లి: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములవ్వాలని మున్సిపల్‌ కమిషనర్‌ త్రిలేశ్వర్‌ అన్నారు. శనివారం పీర్జాదిగూడ చెరువు, ఓపెన్‌ నాలాలు, మురుగు కాల్వలను శుభ్రం చేశారు. అనంతరం 11వ వార్డు బుద్ధానగర్‌లో ఇంటింటికీ తిరుగుతూ తడి, పొడి చెత్తను వేరు చేసే విధానంపై అవగాహన కల్పించారు. ప్రవీణ్‌ కుమార్‌, బాలమురళీకృష్ణ పాల్గొన్నారు.

సెల్‌ టవర్‌ తొలగించాలని ఆందోళన

రామంతాపూర్‌: ఇందిరానగర్‌ శేఖర్‌ బస్తీలో సెల్‌ టవర్‌ను తొలగించాలని మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్‌ ప్రభాకర్‌, కార్పొరేటర్‌ శ్రీవాణి, బీఆర్‌ఎస్‌ నాగేశ్వర్‌రావు స్థానికులతో కలిసి శనివారం ఆందోళన చేశారు. వారు మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా నిర్మించిన భవనంపై స్థానికుల అభిప్రాయం తీసుకోకుండా యజమాని షెల్టర్‌ కంపెనీతో ఒప్పందం చేసుకున్నారన్నారు. దీనిపై గతంలో హెచ్చరించినా పట్టించుకోలేదని వాపోయారు. వారం రోజుల్లోగా సెల్‌ టవర్‌ను తొలగించకపోతే తామంతా తొలగిస్తామని హెచ్చరించారు.

పబ్లిసిటీ కాదు.. పనే ముఖ్యం : ఎంపీ ఈటల

మల్కాజిగిరి: ప్రజలు నమ్మకంతో గెలిపించారని, పేరు కంటే పనిచేయడమే తనకు ముఖ్యమని ఎంపీ ఈటల రాజేందర్‌ అన్నారు. శనివారం ఆనంద్‌బాగ్‌ బృందావన్‌ గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరిలో రైల్వే సమస్యలు ఎక్కువగా ఉంటాయని గెలిచిన తర్వాత రెండు డివిజన్ల డీఆర్‌ఎంలతో కలిసి అన్ని రైల్వేగేట్స్‌ , స్టేషన్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వలేని దుస్థితిలో ఉంటే రైల్వేమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులతో పాటు ప్రాజెక్టులను సాధించుకున్నామన్నారు. మౌలాలి, అయోధ్యనగర్‌లో రూ.200 కోట్లతో 4 లైన్ల ఆర్‌వోబీ నిర్మాణాలు జరుగుతాయని వచ్చేసారి ఫిబ్రవరిలో 12 ముఖ్య పనులకు రైల్వేమంత్రి లేదా ఉన్నతాధికారులు భూమిపూజ చేస్తారన్నారు.

మీడియానే సాక్ష్యం..

4 లక్షల దొంగ ఓట్లతో గెలిచారన్న పీసీసీ అధ్యక్షుడి వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. నా గెలుపుకు సాక్ష్యం మీడియానేనన్నారు. పీసీసీ అధ్యక్షుడి వ్యాఖ్యలపై స్పందించే స్థాయి నాది కాదన్నారు. చేసే పనులను ప్రజలకు చెప్పుకోవాల్సిన అవసరం లేదన్నారు. సమస్యలపై నాయకులే దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జీహెచ్‌ఎంసీ సమావేశాలకు హాజరై పార్టీ కార్పొరేటర్లకు అండగా ఉండి రూ.300 కోట్లు విడుదల చేసేలా చూశానన్నారు. స్థానిక కార్పొరేటర్లు శ్రవణ్‌, రాజ్యలక్ష్మి, సునీత, గీతామూర్తి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్‌

సౌత్‌ జోన్‌ రైల్వే జీఎంతో ఎంపీ ఈటల సమీక్ష

సాక్షి, సిటీబ్యూరో: మల్కాజ్‌గిరిలోని పెండింగ్‌లో ఉన్న రైల్వే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపీ ఈటల రాజేందర్‌ కోరారు. ఈ మేరకు ఆయన శనివారం సికింద్రాబాద్‌ రైల్‌నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్‌ మేనేజర్‌ సంజయ్‌కుమార్‌ శ్రీవాస్తవ, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. వివిధ ప్రాంతాల్లో రైల్వేలైన్లు ఉండటం వల్ల రైళ్ల రాకపోకల సమయంలో ట్రాఫిక్‌జామ్‌ల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఒకే ప్రాంతంలో ఒకటి కంటే ఎక్కువ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టి దశలవారీగా పనులు పూర్తి చేయాలని చెప్పారు. సుచిత్ర, ఆనంద్‌బాగ్‌లలో ఎంఎంటీఎస్‌ రైళ్లను నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.


బాపూజీ జయంతి వేడుకల్లో కమిషనర్‌ శైలజ


పీర్జాదిగూడలో నివాళులర్పిస్తున్న కమిషనర్‌ త్రిలేశ్వర్‌రావు

తొలితరం ఉద్యమ నేతకు ఘన నివాళి

ఘనంగా కొండా లక్ష్మణ్‌ బాపూజీ జయంతి వేడుకలు

ఉప్పల్‌, మల్కాజిగిరి జోన్ల పరిధిలో ఆచార్య కొండా లక్ష్మణ్‌ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, చౌరస్తాలు, కాలనీల్లో ఆయన చిత్రపటం, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాపూజీ గొప్పతనాన్ని స్మరించుకున్నారు. పలువురు మాట్లాడుతూ.. స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశ సేవకు అంకితం చేశారన్నారు. ఉద్యమాలతో పాటు ప్రజాప్రతినిధిగా నిరంతరం ప్రజా సేవకోసం తపించారు.

– ఉప్పల్‌, మల్కాజిగిరి జోన్ల బృందం


ఏఎస్‌రావునగర్‌ పద్మశాలి టౌన్‌షిప్‌ వద్ద..


చిలుకానగర్‌లో..



జిల్లా కోర్టు ఆవరణలో బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి